## చికిత్స క్రమము

| శిశువు వయసు | ఏమి చేయవలేను? |
|---|---|
| పుట్టిన తరువాత | మొదట తల్లిదండ్రులను సంప్రదించి, పోషణాభివృద్ధికి మరియు బరువు పెరుగుటకు తగు సూచనలను ఇవ్వబడును. |
| 3-5 నెలలు | చీలిన పెదవులను మరియు ముక్కును సరిచేయుట |
| 9-12 నెలలు | చీలిన నోటి పైభాగమును సరిచేయుట (అంగటి) |
| 1-2 సం.లు | మధ్య చెవి సమస్యలను తొలగించుటకై చెవులను పరిశీలించుట |
| 2-4 సం.లు | సంభాషణలో అభివృద్ధిని పరిశీలించుట మరియు చిన్న పిల్లల దంత వైద్య నిపుణులను తరచూ సంప్రదించుట |
| 4-6 సం.లు | 10-15% పిల్లల్లో చికిత్స తరువాత సంభాషణలో అభివృద్ధికై శస్త్ర చికిత్స అవసరము |
| 6-12 సం.లు | పళ్ళను పరిశీలించుట, వంకర పళ్ళను సరిచేయటం మరియు ఆల్వియోలస్ తక్కువ ఉన్న చోట ఎముకను పెట్టుట |
| యవ్వనము (టీనేజ్) | పేషంటు కోరిక మేరకు ముఖ ఆకృతి మరియు ముక్కు శస్త్ర చికిత్స ద్వారా సరిచేయబడును. |
| పెద్దలకు (అడల్ట్) | జన్యు పరమైన సంగ్రహణను నిర్మూలించుట |

## స్మైల్ ట్రైయిన్ ప్రాజెక్ట్

స్తోమత లేని పిల్లలకు
ఉచిత చికిత్స చేయబడును
సంప్రదించు నంబరు : 044-24765614

**మన దేశములో
ప్రతి పది నిమిషములకు
ఒక శిశువు ఈ చీలిపోయిన
పెదవులతో జన్మించుతున్నారు**


### డా.జ్యోత్స్న మూర్తి

M.S.(జనరల్ సర్జరీ), M.Ch. (ప్లాస్టిక్), DNB (ప్లాస్టిక్)
AFSA (పీడియాట్రిక్ ప్లాస్టిక్ సర్జరీ) ఫ్రాన్స్
ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జరీ
ఛీఫ్ కో-ఆర్డినేటర్, క్లెఫ్ట్ అండ్ క్రేనియోఫేషియల్ సెంటర్,
శ్రీరామచంద్రా మెడికల్ కాలేజ్ - రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్,
పోరూర్, చెన్నై - 600 116

**Dr. JYOTSNA MURTHY**
M.S. (General Surgery), M.Ch. (Plastic), DNB (Plastic),
AFSA (Paediatric Plastic Surgery) France
Professor, Department of Plastic Surgery
Chief Co-Ordinator, Cleft and Craniofacial Centre
Sri Ramachandra Medical College & Research Institute
Porur, Chennai 600 116.

Tel: 24765614, 24768403 Ext: 8648, 8198
Fax: 24765614 / 24767008
Mobile: 9283222957 / 9841039820

e-mail: jmurthy@satyam.net.in
srmc.chennai@smiletrainsia.org

Web Page: www.cleftcare.org / www.srmc.edu
(Member of American Cleft Palate @ Craniofacial Association)


# క్లెఫ్ట్ అండ్ క్రేనియోఫేషియల్ సెంటర్





**శ్రీరామచంద్ర మెడికల్ కాలేజ్
& రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్**
పోరూర్, చెన్నై - 600 116

శిశు జననము అనేది తల్లిదండ్రులకు ఒక ఆనందమైన దశ. పుట్టుకకు ముందు ఆ శిశువును పరిపూర్ణమైన బిడ్డగా ఊహించుకుంటారు ఆ తల్లిదండ్రులు. చీలిన పైపెదవులతో జన్మించిన శిశువు ఆ కుటుంబానికి ఊహించని దెబ్బ. ఈ పిల్లలందరికి సాధారణ మానసిక పరిపక్వత ఉంటుంది.





ఏమైనప్పటికి ఆ బిడ్డ ''పరిపూర్ణుడు'' కానప్పటికి, ప్రతి ఒక్కరూ ఆ శిశువును సాధారాణ శిశువు వల్లే గుర్తించాలి. ప్రసవించిన తరువాత, ఆ శిశువు జన్మించిన మొదటి రెండు వారాలు, ఆ విడిపోయిన రెండు ముఖ భాగాములు పూర్తిగా కలవడం జరగదు. దీనికి ప్రత్యేకమైన కారణములు గుర్తించనప్పటికి, కొందరిలో ఇది కుటుంబ పారంపర్యంగా వస్తుంది. ఇలా జరగటం గ్రహణం వల్లనో, దుష్ట శకునము అని లేక కొన్ని ఆహార రకాల వల్లనో జరగటం మాత్రం కాదు. ఈ జన్యు పరమైన లోపం ఉండే ఆస్కారమున్నచో కొన్ని విటమిన్స్, లేదా పోషకాహార లోపం వలన, లేక జ్వరము వలన లేక గర్భము ధరించిన తొలి రెండు నెలల్లో వాడిన మందుల వలన శిశువుకు సంక్రమించే ఆస్కారము ఉంటుంది.









మా ''క్లెఫ్ట్ మరియు క్రేనియోఫేషియల్ టీమ్'' యొక్క ప్రధాన లక్ష్యం ఏమనగా ఇటువంటి పిల్లలకు సర్వోత్తమమైన భద్రతను అందించడం. మా సంఘము వీరికి బాల్యము నుండి కౌమార దశ వరకు వీరికి వైద్యమును అందించడం. మేమంతా కలసి వీరికి, కుటుంబం మీద ఆర్థిక భారం లేకుండా సర్వోత్తమమైన వైద్యమును అందించనున్నాము. మేము వీరికి నైతిక మద్దతుతోపాటు సామాజిక మరియు భావోద్వేగపరమైన ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సహాయ పడతాము.





ఇటువంటి ముఖ-కపాల లోపాలు అంత సాధారణం కావు, కాని ఇవి చాలా ఇబ్బందికరంగా ఉంటాయి. ఇటువంటి పిల్లలకు ముఖానికి, చెవులకు క్లిష్టమైన శస్త్ర చికిత్స అవసరం ఉంటుంది. మా దగ్గర అత్యాధునికమైన శిశు సంక్షేమ కేంద్రము వీరి అవసరాల కోసం కేటాయించబడినది. వీరిని జన జీవన స్రవంతిలోనికి తీసుకురావటానికి మేము వారి తల్లిదండ్రులతో కలసి ప్రయత్నిస్తున్నాము.

# క్లెఫ్ట్ టీమ్

**పోషణ సమస్య మరియు**
**శిశు అభివృద్ధి**
**(శిశు వైద్య నిపుణులు మరియు పోషకాహార నిపుణులు)**

క్లెఫ్ట్ యొక్క శస్త్ర చికిత్స
(ప్లాస్టిక్ సర్జన్)

సంభాషణలో సమస్య
(స్పీచ్ థెరపిస్ట్)



జన్యు సంగ్రహణ
(జన్యు నిపుణులు)

వినటంలో సమస్య
(ENT నిపుణులు)

పళ్ళ సంరక్షణ
(వంకర పళ్ళు సరిచేయు వైద్య నిపుణులు,
చిన్ని పిల్లల దంత వైద్య నిపుణులు, మరియు
పళ్ళు కట్టు దంత వైద్య నిపుణులు)



